## కందిలో భారతీయ కిసాన్ సంఘ్ ధర్నా

**చెరుకు, ధాన్యం,పత్తి ధరలు పెంచాలి**

**కంది, అక్టోబరు 13, ప్రభాతవార్త:** అందరికి అన్నం పెట్టే అన్నదాతలు పంటలు పండించేందుకు పడరాని పాట్లు పడుతున్నా పండిన పంటలకు ధరలు లేకి రైతులు ఆర్థికంగా, మానసికంగా కృంగి పోతున్నారని భారతీయ కిసాన్ సంఘ్ సంగారెడ్డి జిల్లా బాధ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రమైన కందిలోని తహసీల్దార్ కార్యాలయం ముందు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం బాధ్యులు మాట్లాడుతూ పంటల సాగుకు వినియోగించే ఎరువుల ధరలు, కూలీల ధరలు ఆకాశానికి అంటినా పండిన పంటలకు మాత్రం ధరలు అందడం లేదని వాపోయారు. టన్ను చెరుకుకు 5వేలు, ధన్యానికి క్వింటాలుకు 2500లు, పత్తి 11వేలకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతుల పంట రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను కనీసం 20 గంటలైనా సరఫరా అయ్యేలా చూడాలని సూచించారు. పంటల భీమా పథకం అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు. ధరణిలో దొర్లుతున్న పొరపాట్లను సరిచేసుకునే అధికారం తహసీల్దార్‌లకు కల్పించాలని సూచించారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## డిప్యూటీ వార్డెన్ ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం

**సంగారెడ్డి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల 1 ఖేడ్‌లో డిప్యూటీ వార్డెన్ ఉద్యోగం ( ఔట్ సోర్సింగ్)పద్దతిపై మహిళల కొరకు దరఖాస్తులను ఆహ్వాని స్తున్నట్లు నారాయణఖేడ్ మైనార్టీ బాలికల,జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ మంజూల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మంజూల మాట్లాడుతూ డిగ్రీ, బిఎడ్ చేసిన మహిళ అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు. కంప్యూటర్‌లో అనుభవం గల వారికి మైనార్టీ గురుకుల సంస్థ ఆదేశాల మేరకు ఔట్ సోర్సింగ్ పద్దతిపై డిప్యూటీ వార్డెన్‌ను నియమించడం జరుగుతుందని అన్నారు.ఈ అవకాశాన్ని ఈ ప్రాంత మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. ఆసక్తి గల వారు ఈనెల 17వ తేది నారాయణఖేడ్‌లోని కరస్‌గుత్తి రూట్లో గల మైనార్టీ కళాశాలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల లోపు దరఖాస్తులను సమర్పించాలని ఆమె కోరారు. మిగతా వివరాలకు సెల్.9948092055కు సంప్రదించాలన్నారు.

## సంగారెడ్డిలో తహసిల్దార్‌ల బదిలీలకు రంగం సిద్ధం!

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబరు 11,ప్రభాతవార్త:** సంగారెడ్డిజిల్లాలోని పలువురు తహసిల్దార్‌ల బదిలీలకు రంగం సిద్ధమైంది. జిల్లాలోని వివిద మండలాలలో ఏక్కువ సమయంనుండి విధులు నిర్వహిస్తున్నవారు, అవినీతి ఆరోపణలు ఏదుర్కోంటున్నవారు, విధులలో అలసత్వం వహించిన వారు, ఈజాబితాలో ఉన్నట్టు తెలిసింది. ఇప్పటికే బదిలీలకు సంబందించి ఉత్తర్వులు జారీ చేయడానికి ఏర్పాటు జరిగినప్పటికి అనివార్య కారాణాలతో ఆలస్యం జరిగినట్లు తెలిసింది. ఇప్పటికే జిల్లాలోని న్యాల్‌కల్, రాయికోడ్ మండలాల తహసిల్దార్‌లపై చర్యలు తీసుకున్నారు. న్యాల్‌కల్ తహసిల్దార్‌పై ఆరోపణలు రావడంతో విచారణ జరిపి బదిలీ చేయగా, రాయికోడ్ తహసిల్దార్ ఒకరి భూమిని, మరోకరిపై మార్పు చేసిన ఘటనలో సస్పెండ్ కావడంతో పాటు, క్రిమినల్ కెసునమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు. జిల్లా కలెక్టర్‌గా ఎ.శరత్ బాద్యతలు చేపట్టిన అనంతరం అవినీతి అధికారులపై కొరడా ఝులిపించారు. విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవంటూ ఇతర అధికారులకు హెచ్చరికలు జారీ చేసినట్లు అయింది. శాసనసభ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో ప్రభుత్వం పథకాలను,సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాల్సి ఉంటుంది. దీనితో పాటు పని వత్తిడి కూడ పెరిగే ఆవకాశాలు ఉన్నాయి. పథకాల ఆమలు,సంక్షేమ కార్యాక్రమాలను పకడ్బందిగా ఆమలు చేయాల్సి ఉంటుంది. దీనికి తగిన టీమ్ కూడ అవసరముంటుంది. కాబట్టి ఎన్నికల ముందు జరిగే ఈబదిలీలకు ప్రాముఖ్యత ఉంటుందని భావిస్తున్నారు. జిల్లా కలెక్టర్ తన టీమ్‌ను కొత్త కూర్పును ఇవ్వనున్నట్లు తెలిసింది. ఇప్పటికే బదిలీలలకు సంబందించిన వడపోతే కూడ పూర్తి అయినట్లు తెలిసింది. ఇక బదిలీల ఉత్తర్వులు వెలువడటమే తరువాయిగా భావిస్తున్నారు. తహసిల్దార్‌ల బదిలీల అనంతరం, డిప్యూటి తహసిల్దార్‌లు, తర్వాత ఆర్‌ఐల బదిలీలు జరుగనున్నట్లు తెలిసింది

## గ్రామాల్లో బెల్టు షాపులను శాశ్వతంగా తొలగించాలి

**-టిజిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్**



జిల్లా పరిపాలనాధికారి స్వర్ణలతకు వినతి పత్రం సమర్పిస్తున్నదృశ్యం

**సదాశివపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** తెలంగాణ గ్రాద్యుయేట్స్ ఫోరం అధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సెలవుపై వెళ్లడంతో జిల్లా పరిపాలన అధికారి స్వర్ణలతను కలిసి మెమోరంగం ఇవ్వడం జరిగింది. అనంతరం టిజిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో ముగ్గురు కలెక్టర్లు, ముగ్గురు ఎస్పీలు, డిఎస్పీలు, ఎక్సైజ్ అధికారులు ఉండి ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని జిల్లాలోని చాలా గ్రామాలలో బెల్టు షాపులు విచ్చల విడిగా నడుపుతున్న ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోకుండా ఉండటం హాస్యాస్పదంగా ఉందని కనీసం నివారించే ప్రయత్నం చేయకపోవడం బాధాకరమని, జిల్లాలో బెల్టు షాపులు విచ్చల విడిగా నడుపుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని వారిపై కేసులు బుక్ చేసి జైల్లో పెట్టించి ఇక ముందు బెల్టు షాపులు నిర్వహించకుండా సర్పంచులను బాధ్యులను చేసి ఇక ముందు రెండు షాపులు నిర్వహించకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. వీళ్ళు సమాజానికి ఎం సందేశం ఇస్తారని మండిపడ్డారు. ముఖ్యంగా సిద్దాపూర్, బొబిల్గాం, ఆత్మకూర్‌లో మద్యం ఏరులై పారుతోందని ఎక్సైజ్ అధికారులు కొంత మంది లంచాలకు అలవాటు పడి పట్టించుకోవడం లేదని పలుమార్లు ఎక్సైజ్ అధికారులను సంప్రదించిన ఫలితం లేదని ఇక ముందు ఇదే పరిస్థితి కొనసాగితే రాష్ట్ర కార్యదర్శిని కలిసి అధికారుల లోపాలను వివరించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జగత్ కృష్ణ, రాష్ట్ర నాయకులు సందీప్‌పాటిల్, జిల్లా మీడియా సెల్ ఇంచార్జి వీరేష్, పట్టణ అధ్యక్షులు అనిల్, ఉపాధ్యక్షులు యూత్ ఇంచార్జి తుల్జారాం తదితరులు పాల్గొన్నారు.

## వర్షపు నీటిని వెంటనే తొలగించాలి

**భారతీనగర్ కార్పొరేటర్ వెన్నవరం సింధుఆదర్శ్‌రెడ్డి**



కాలనీ వాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సింధుఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** బుధవారం సాయంత్రం కురిసిన భారీ వర్షాల దృశ్య భారతీనగర్ కార్పొరేటర్ వెన్నవరం సింధుఆదర్శ్‌రెడ్డి పలు కాలనీల్లో ఇంజనీరింగ్ అధికారులతో కలిసి గురువారం పర్యటించారు. మ్యాక్ సొసైటీ రైల్వేట్రాక్ దగ్గర, బీడీఎల్ కాలనీలో వర్షపు నీరు నిల్వఉన్నాయని తెలిపి ఇంజనీరింగ్ మాన్సూన్‌టీం వారిచే నీరు పోయే విధంగా చేయాలని కార్పొరేటర్ కోరారు. సమస్య ఉన్న చోట ప్రత్యేకంగా పర్యవేక్షించి జీహెచ్‌ఎంసీ శానిటేషన్ సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు. కాలనీలో నీరు నిల్వ ఉన్న చోట మాన్సూన్‌టీమ్ వారిచే తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఏదైనా విపత్కర సమస్యవస్తే జీహెచ్‌ఎంసీ సిబ్బంది, కార్పొరేటర్‌కి తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసి ఇంజనీరింగ్ డీఈ పీర్‌సింగ్, ఏఈ చంద్రశేఖర్, సూపర్వైజర్ జిలాని, మ్యాక్ సొసైటీ ప్రెసిడెంట్ పాపయ్య, బీడిఎల్ డైరెక్టర్ విఠల్‌రెడ్డి, యూత్ నాయకులు నర్సింహ, వార్డు మెంబర్ గిరి, జైపాల్, నరేష్, రాకేష్‌రెడ్డి, సలీం తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం మూసివేత

**పాపన్నపేట, అక్టోబరు 13, ప్రభాతవార్త:** పవిత్ర పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయం మరో మారు మూతపడింది. ఆలయం ముందు నుంచి మంజీరా అధికంగా ప్రవహిస్తుండటంతో ఆలయాన్ని మూసేసి రాజగోపురంలో ఉత్సవ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్, ఆలయ ఇఓ సార శ్రీనివాస్, ఆలయ అర్చకులు పేర్కొన్నారు. బుదవారం సింగూరు ప్రాజెక్టు నుంచి దిగువలో ఉన్న ఘనపూర్ ఆనకట్టుకు నీటిని విడుదల చేయడంతో ఆలయం ముందు నీటి ప్రవాహం అధికమయింది. రాజగోపురంలో అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు అమ్మవారిని అక్కడే దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

# అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి రెండు గంటల ముందుగానే చేరుకోవాలి

**జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కోస ం అభ్యర్థులు పరీక్ష సమయానికి 2 గంటల ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సూచించారు. గురువారం అయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కేంద్రంలో టిఎస్‌పిసిఎస్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు 20 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులు టిఎస్‌పిఎస్‌సి జీవోవి.ఐఎన్ వెబ్‌సైట్ ద్వారా హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్‌పై ఫోటో సరిగా ప్రింట్ కానీ పక్షంలో 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు గెజిటెడ్ అధికారి ధృవీకరణతో పరీక్ష కేంద్రానికి రావాలన్నారు. బయో మెట్రిక్ హాజరు నమోదు దృష్ట్యా 8.30 గంటల నుంచి పరీక్షా కేంద్రాంలోని అనుమతి ఉంటుందన్నారు. అభ్యర్థులు 2 గంటల ముందుగా వచ్చేలా చూసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితిల్లో 10.15 గంటల తరా ్వత పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండదన్నారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్‌తో పాటు అధార్ కార్డు, పాన్ కార్డు, ఓటర్ ఐడీ, ప్రభుత్వ ఎంప్లాయ్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, పాస్‌ఫోర్టులలో ఏదో ఒక గుర్తింపు కార్డు, బ్లూ లేదా బ్లాక్ పాయింట్ పెన్ మాత్రమే వెంట తెచ్చుకో వాలన్నారు.



పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

పరీక్ష కేంద్రాలకు వాచ్, షూ, పర్స్, హ్యాం డ్ బ్యాగ్‌లు క్యాలిక్యులేటర్ వంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి లేదన్నారు. పరీక్ష కేంద్రాల ప్రాంగణాలలో సెల్‌ఫోన్ అనుమతించమని తెలిపారు. జిల్లాలో టిఎస్‌పి ఎస్‌సి గ్రూప్-1 ఫిలిమ్స్ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పకడ్బంధీగా చేశామని తెలిపారు. టిఎస్‌పి ఎస్‌సి నిబంధనలు పాటించి ఓఎంఆర్ షీట్‌ను జాగ్రత్తగా నింపి అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్ష రాయలని కలెక్టర్ సూచించారు.

## గ్రూప్-1 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**మెదక్ , అక్టోబర్13 ప్రభాతవార్త:** ఈ నెల 16న నిర్వహించనున్న టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1 పరీక్ష కోసం మెదక్ పట్టణంలో ఏర్పాటు చేసిన నాలుగు పరీక్షా కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ గురువారం పరిశీలించారు. గీతా జూనియర్ కళాశాల, సాధన జూనియర్ కళాశాల, సిద్దార్థ ఆదర్శ్ జూనియర్ కళాశాల, సిద్దార్థ మోడల్ హై స్కూల్లో ఏర్పాట్లను సంబంధిత జోనల్ అధికారి, లయజన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటిండెంట్‌లను ఉద్దేశించి మాట్లాడుతూ ఎగ్జామ్ పాడ్ అనుమతి లేదు కాబట్టి ఓఎంఆర్ షీట్‌లు పాడవకుండా అభ్యర్థుల కు అనువుగా చదునైన బెంచీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి గదిలో సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయా లేదా మరోసారి పరిశీలించుకొని రేపటిలోగా పూర్తి చేయాలని, కేంద్రం పరిసర ప్రాంతాలను మున్సిపల్ కమీషనర్ సహకారంతో శుభ్రం చేయించాలని అన్నారు. అభ్యర్థులు ఇబ్బంది పడ కుండా మూడు, నాలుగు ప్రాంతాలలో హాల్ టికెట్ నెంబర్ ప్రకారం గదుల కేటాయింపు బోర్డులు, మ్యాప్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైల్స్, బ్యాగులు భద్రపరచుటకు కలెక్షన్ పాయింట్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా మహిళలు టాయిలెట్ వెళ్లుటకు సూచిక బోర్డులు ఏర్పా టు చేయాలని అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ సూచించారు. అభ్యర్థులు సామూ హికంగా ఒకే దగ్గర ఉండకుండా చూడాలని, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లు చూడ వలసిందిగా పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధికారి నాగరాజు, లయజన్ అధికారులు శ్రీనివాస్, సత్యనారాయణ, మున్సిపల్ కమీషనర్ శ్రీహరి, సీఐ మధు, పరీక్షా కేంద్రా చీఫ్ సూపరింటెండెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు పెన్షన్ రూ.10వేలకు పెంచాలి

**ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర కార్యదర్శి అడివయ్య**

**పటాన్‌చెరువు, అక్టోబరు 13, ప్రభాతవార్త:** వికలాంగులకు అందిస్తున్న పెన్షన్‌ను 10వేల రూపాయలకు పెంచాలని, ఉచిత విద్యుత్ సాధన, 2017 మెంటల్ హెల్త్ కేర్ ఆక్ట్ అమలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టనున్నట్లు ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర కార్యదర్శి ఎం అడివయ్య సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక పటాన్‌చెరువు నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం రాష్ట్ర కమిటి సభ్యురాలు ఎం జయలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అడివయ్య మాట్లాడుతూ 2015 లోపు సామూహిక ప్రాంతాలన్నీ అవరోధారహితంగా మార్చాలని ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లి తీర్మానం చేసినా ఇంత వరకు అమలుకు ఎందుకు నోచుకోలేదని ప్రశ్నించారు. ధరల పెరుగుదలకు అనుగుణంగా వికలాంగులకు అందిస్తున్న పెన్షన్‌ను 10వేల రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. గత 8 సంవత్సరాలల్లో 12 లక్షల ఆసరా పెన్షన్‌లను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందని ఆరోపించారు. 2017 మెంటల్ హెల్త్ ఏర్ ఆక్ట్ ను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మానసిక ఆరోగ్య అతారిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యాలయాల్లో 40 శాతంమాత్రమే ర్యాంపులు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**డివిజన్ కమిటి ఏర్పాటు**

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక పటాన్‌చెరువు డివిజన్ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. కమిటి సలహాదారులుగా మహమ్మద్ అఫ్సర్, గౌరవ అధ్యక్షులుగా నాయిని నర్సింహారెడ్డి, అధ్యక్షులుగా ఎం మనోజ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా ఇ రాజు, సత్యనారాయణ, కృష్ణ, కార్యదర్శిగా ఎం జయలక్ష్మి, సహాయ కార్యదర్శిగా కృష్ణ, కిశోర్, కమిటి సభ్యులుగా కె నర్సింలు, రవి, చంద్రారె డ్డిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు నరసింహారెడ్డి, ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర కమిటి సభ్యులు ఎంజయలక్ష్మి, నాయకులు మనోజ్‌కుమార్, సంతోష్, సత్యనారాయణ, రాజు, కృష్ణ, రవి, చంద్రారెడ్డి పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర కార్యదర్శి అడివయ్య



గ్రామస్తులతో మాట్లాడుతున్న కేంద్ర బృందం సభ్యులు

## అన్నసాగర్‌ను సందర్శించిన కేంద్ర బృందం

**ములుగు, అక్టోబర్ 13 (ప్రభాతవార్త):** గ్రామపంచాయతీ శానిటేషన్ యాక్షన్ ప్లాన్ తయారీ కోసం కేంద్ర బృందం గురువారం సిద్దిపేట జిల్లా ములుగు మండల పరిధిలోని అన్నసాగర్ గ్రామాన్ని సందర్శించారు. తడి, పొడి చెత్త, మురుగుకాలువల శుద్ధిపై క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని 30 జిల్లాల నుంచి 80 మంది అధికారులు రాగా వారికి ఈ కార్యక్రమంపై కేంద్రం నుండి వచ్చిన ఉన్నతాధికారులు లక్ష్మికాంత్‌షిండే, సచ్చిదానందసింగ్, సతీష్‌రోత్, అభిజిత్‌కాగ్దే, శ్యాంకుమార్‌లు వారికి పారిశుద్యంపై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలలో ప్రత్యేక పర్యవేక్షణ చేస్తూ ఆయా రాష్ట్రాల అధికారులకు శిక్షణ ఇసున్నారని, ఇందులో భాగంగానే అన్నసాగర్ గ్రామాన్ని సందర్శించి పలు సూచనలు చేశామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటేశ్వర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ మహిపాల్‌రెడ్డి, వార్డు సభ్యులు కార్యదర్శి సుమలత, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూంఇళ్లను పూర్తి చేసి పంపిణికీ సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్**

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చింతమడక, మాచాపూర్, సీతారంపల్లి గ్రామాలలో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి పంపిణీకీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో గురువారం అయా గ్రామాల సర్ప ంచ్‌లు, ఎంపిటిసిలు, డబుల్ బెడ్ రూం నిర్మాణ ఏజెన్సీ ప్రతినిధులు,ఇంజనీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అయా గ్రామాల్లోడ డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారులకు అందించేందుకు అవసరమైన మౌలిక వసతులు, ఎలాంటి అవరోధాలు ఎదురైన వేగంగా పరిష్కరించడం కోసం జిల్లా అధికారులను, ఇంచార్జిలను నియమించామని ప్రజాప్రతినిధులు,ఇంచార్జి అధికారులకు సహకరించి త్వరగా పనులు పూర్తి చేసి అర్హులకు సర్టిఫికెట్ అందించాలన్నారు. నిర్మాణ ప్రగతిలో ఉన్న ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో అర్డీఓ అనంతరెడ్డి, జిల్లా అధికారులు చంద్రమోహన్‌రెడ్డి, సరోజ, శ్యాంప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

## ఉత్తమ సేవకు పురస్కారం



కలెక్టర్ చేతుల మీదుగా ప్రశాంసా పత్రం అందఉకుంటున్న దృశ్యం

**దౌల్తాబాద్,అక్టోబర్ 13 ప్రభాతవార్త :** ఆరోగ్యశ్రీలో ఉత్తమ సేవలు అందించినందుకు మండల పరిధిలోని ముబారాస్‌పూర్ గ్రామానికి చెందిన కోనేరు నర్సింలు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ చేతుల మీదుగా ప్రశాంసా పత్రం అందుకున్నారు. ములుగు మండలం లక్ష్మక్కపల్లి ఆర్‌విఎం ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న నర్సింలు ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యశ్రీ విభాగంలో అందించిన సేవల గాను ఈ పురస్కారం లభించినట్లు ఆయన పేర్కొన్నారు. తాను చేసిన సేవలకు గుర్తింపు లభించడం ఆనందంగా ఉందని వారు తెలిపారు.

# ఐ-టిం ద్వారా టిక్కెటింగ్ టెక్నాలజీ ఉపయోగకరం

**రీజినల్ మేనేజర్ ఎన్ సుదర్శన్**

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** దూరప్రాంత ప్రయాణికుల సౌలభ్యం కోసం టిఎస్ ఆర్‌టిసి ఐ-టీం (ఇంటలీజెంట్ టికెట్ ఇస్యూంగ్ మిషన్) ద్వారా టిక్కెటింగ్ టెక్నాలజీని గురువారం నాడు రీజినల్ మేనేజర్ ఎన్ సుదర్శన్ ప్రవేశపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఐ-టీం ఉపయోగాల గురించి నగదురహిత లావాదేవీలు ఐ-టీం వలన ప్రయాణీకులకు, డ్రైవర్లకు చిల్లర సమస్య ఉండదని, దీనితోపాటు ప్రయాణికులకు డబ్బుల విషయంలో టిక్కెట్ తీసుకునే విషయంలో చాలా సులభతరం అవుతుంది. ఫోన్ పే, గూగుల్ పే, క్రెడిట్‌కార్డు ద్వారా కాని డెబిట్ కార్డు ద్వారా కాని పేమెంట్ చేయవచ్చన్నారు. గతంలో ఓపిఆర్‌లో సర్వీస్ బస్సులు బయలుదేరు సమయానికి ఒక గంట ముందు వరకు మాత్రమే రిజర్వేషన్ సౌకర్యం ఉండేదని, కానీ ఇప్పుడు బస్‌స్టేజి నుండి బయలు దేరడానికి 15 నిముషాల ముందు కూడా ప్రయాణికులు ఓపిఆర్ ఆన్లైన్‌లో టికెట్ బుక్ చేసుకోవచ్చన్నారు. దీని వలన అప్పటికప్పుడు ప్రయాణించదలచుకున్న ప్రయాణికులకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించడమైనది. ఈ సిస్టంలో డేటా ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతుందని, కావున డ్రైవర్లు కూడా ఖాళీ సీట్లలో టిక్కెట్ ఇవ్వవచ్చు. ఒక వేల ఎవరైనా ప్రయాణికులు ముందు స్టేజిలో టికెట్ తీసుకుంటే వెంటనే బస్సులో ఉన్న ఐ-టీంలో అప్డేట్ అవుతాయి. అప్పుడు డ్రైవర్లు ఆ సీట్ వేరే వాళ్లకు ఇవ్వకుండా జాగ్రత్త పడతారు. ఈ ఐ-టీమ్స్ పనిచేయు విధానాన్ని పరిశీలించడం, ప్రయాణీకుల కు ఇట్టి టెక్నాలజీ గురించి వివరించడానికి సంగారెడ్డి-తిరుపతి సుపర్ లెగ్జరి బస్ సర్వీస్‌లో మెదక్ రీయన్ ఆర్‌ఎం, సంగారెడ్డి డిఎం ప్రయాణించడం జరిగింది. కార్పొరేషన్ కల్పించినటువంటి ఈ నూతన టెకాలజీ వల్ల ప్రయాణీకులు హర్షం వ్యక్తం చేస్తున్నారని రీజినల్ మేనేజర్ సుదర్శన్ తెపడంజరిగింది.



సంగారెడ్డి-తిరుపతి సుపర్ లెగ్జరి బస్ సర్వీస్‌లో మెదక్ రీజియన్ ఆర్‌ఎం, సంగారెడ్డి డిఎం ప్రయాణిస్తున్న దృశ్యం

## డిసిసిబి ఇంచార్జి చైర్మన్‌గా గునిశెట్ట మల్లేశం

**పాపన్నపేట, అక్టోబరు 13, ప్రభాతవార్త:** పాపన్నపేట డిసిసిబి ఇంచార్జి చైర్మన్‌గా గునిశెట్టి మల్లేశంను ఎంపిక చేశారు. ఇన్నాళ్ల చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించిన మోహన్‌రెడ్డి రాజీనామా చేయడంతో వైస్ చైర్మన్‌గా ఉన్న మల్లేశంను ఇంచార్జి చైర్మన్‌గా గురువారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్యం సంఘం అధ్యక్షులు గజవాడ రాజేశ్వర్ మల్లేశంను శాలువాతో సత్కరించారు. డైరెక్టర్లు దుర్గయ్య, మోహన్‌రెడ్డి, మల్లన్న, షాహెద్ పాషా, లక్ష్మీనారాయణ, లక్ష్మీగౌడ్ పాల్గొన్నారు.



డిసిసిబి ఇంచార్జి చైర్మన్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## రాజ్‌పూత్‌లు అన్ని రంగాలలోను అభివృద్ధి సాధించాలి

**చార్మినార్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** రాజ్‌పూత్‌లు అన్ని రంగాలలోను అభివృద్ధి సాధించవలసిన అవసరం ఎంతైనా కర్ణాటక రాజ్‌పూత్ సమాజ్ ప్రతినిధి, రాయచూర్ బిజెపి అధికార ప్రతినిధి ఈశ్వర్ సింగ్ ఠాకూర్ అన్నారు. హైదరాబాద్ నగరానికి ఈశ్వర్ సింగ్ ఠాకూర్ విచ్చేసిన సందర్భంగా ఆయనను తెలంగాణ బోందిలీ రాజ్‌పూత్ వెల్ఫేర్ అసోసియేషన్, క్షత్రియ రాజ్‌పూత్ ట్రస్ట్ బోర్డు, భారతీయ రాజ్‌పూతన్ సేవా సంఘటన్, తెలంగాణ శాఖ, రాష్ట్రీయ క్షత్రియ మహా పరిషత్, తెలంగాణ ప్రదేశ్ జిహెచ్‌ఎంసి శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలు సంస్థల ప్రతినిధులు ఠాకూర్ సుఖ్‌రాజ్ సింగ్, ఠాకూర్ ధీరేంద్ర సింగ్, రఘునందన్ సింగ్ పటేల్, తెలంగాణ బోందిలి రాజ్‌పూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఠాకూర్ రంజిత్ సింగ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న కర్ణాటక రాజ్‌పూత్ సమాజ్ ప్రతినిధి ఈశ్వర్ సింగ్ ఠాకూర్, ఠాకూర్ రంజిత్ సింగ్

## విద్య, వైద్య రంగాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయరాదు

### - టి జాక్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం హెచ్చరిక

**సైఫాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం తక్షణమే అన్ని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (టి–జాక్) ఛైర్మన్ ప్రొఫెసర్ ఇటికాల పురుషోత్తం, రాష్ట్ర కో–ఆర్డినేటర్ ఎం.వేణు డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి రాజకీయాలు, ఎన్నికల మీద ఉన్న శ్రద్ధ విద్య, వైద్య రంగాలపై లేదని ఆరోపించారు. విశ్వవిద్యాలయాల్లో టీచింగ్ సిబ్బంది లేకపోవడంతో విద్యార్థులకు బోధన చేసే వారే కరువైనారని, నాన్ టీచింగ్ సిబ్బంది పోస్టులు భర్తీ చేయకపోవడంతో విద్యార్థులే అన్ని పనులు చేసుకోవలసి వస్తున్నదని, ఆసుప్రతులలో డాక్టర్లు, సిబ్బంది కొరతగా ఉందని, కొన్ని అసుపత్రులలో డాక్టర్లు, నర్సులు లేరని, ఉన్న సిబ్బందితోనే అధిక భారం తో పనిచేస్తున్నారని గురువారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో వారు పేర్కొన్నారు. విద్య, వైద్య రంగాలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తూ ప్రైవేటు, కార్పొరేట్ సంస్థలకు బార్ల తలుపులు తెరుస్తున్నదని ధ్వజమెత్తారు. విద్య, వైద్య రంగాలకు ప్రభుత్వం అధికంగా నిధులు కేటాయించి ఆ రంగాలను అభివృద్ధి చేసి కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్‌లు విడుదల చేసి చేతులు దులుపుకుంటున్నదని, పోస్టులను భర్తీ చేయకుండా జాప్యం చేస్తున్నదని ఆరోపించారు. దీంతో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగుల, విద్యార్థులను చైతన్య వంతం చేస్తామని, సదస్సులు, సమావేశాలు నిర్వహించి చైతన్యం ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

## మహేంద్రహిల్స్‌లో ఓ స్థలంపై ఇరు వర్గాల మధ్య గొడవ

**కంటోన్మెంట్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** మారేడ్‌పల్లి మండలం మహేంద్రహిల్స్ సర్వే నెం 74బై 10లో ఉన్న దాదాపు 5వేల చదరపు గజాల ఖాళీ స్థలంలో వరప్రసాద్ రాజు, జగన్‌మోహన్ రెడ్డిలకు చెందిన అనుచరులు నెల రోజుల నుంచి చదను చేసస్తున్నారు. ఆ స్థలం తమదని, ఆ భూమికి సంబంధించిన వర్జినల్ డాక్యుమెంట్లు తమ వద్ద ఉన్నాయని స్థల యజమాని బొట్టు ప్రభాకర్ తెలిపారు. గురువారం ఆ ఖాళీ స్థలాన్ని వరప్రసాద్ అనుచరులు చదును చేస్తుండగా బొట్టుప్రభాకర్ అతని అనుచరులు కలిసి నిర్మాణం పనులను అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య వాగ్వివాదం జరిగింది. తుకారాంగేట్ పోలీసులు జోక్యం చేసుకొని ఇరువర్గాలను చదరగొట్టారు.

## పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలి

### - ఏపీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ ఖాదర్ బాషా

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** ఏపీలో వైఎస్సార్‌సిపిని తిరుగులేనిశక్తిగా మరింత బ లోపేతం చేయాలని ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ వి.ఖాదర్ బాషా అన్నారు. ఈమేరకు గురువారం బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో ప్రొద్దు టూరు వైసిపి నేత గంగిశెట్టి రమణయ్య ఫౌండేషన్ ఫౌండర్ అభినయ్, వైసిపి మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ మిష్కిన్ అబ్దుల్‌కరీం బాష లు ఖాదర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం ఖాదర్‌బాషా మాట్లాడుతూ పార్టీ కోసం శ్రమించిన ప్రతి ఒక్కరికీ పదవులు వస్తాయని పార్టీ ప్రతి ఒక్కరిని గుర్తిస్తుందని అన్నారు.

## డబుల్ బెడ్‌రూం ఇళ్ళ నిర్మాణంలో నాణ్యతపై విచారణ జరిపించాలి : బిజెపి


**నిజాంపేట్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ళ నిర్మాణాలలో నాణ్యతపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కేంద్ర హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్‌కు బిజెపి ఫిర్యాదు అందజేసింది. ఈ సందర్భంగా స్పందించిన కేంద్ర హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ తెలంగాణ చీఫ్ సెక్రటరీ, అర్బన్ డెవలప్‌మెంట్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఇళ్ళ నిర్మాణాల్లో నాణ్యతపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా నిజాంపేట్ కార్పొరేషన్ బిజెపిఅధ్యక్షుడు సతీష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ గత రెండు సంవత్సరాలుగా బాచుపల్లి సర్వేనెంబర్ 186, నిజాంపేట్ 343 సర్వే నెంబర్లలోని డబుల్ బెడ్‌రూం ఇళ్ళ నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదని, వర్షాలు కురిసిన ప్రతిసారి సెల్లార్లలో నీరు నిలిచి చెరువులా తలపిస్తున్నాయని పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా డబుల్ బెడ్ రూం ఇళ్ళ నిర్మాణాల బోర్డు అధికారులు నిర్మాణంలో లోపాలను గుర్తించి వాటికి మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## ఆకాశానంటుతున్న కూరగాయల ధరలు..

**ఖైరతాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** అమ్మబోతె అరివి..కొనబోతె కొరివి...అన్నట్లుంది వ్యవహారం. కూరగాయల ధరలు ఆకాశానంటుతున్నా సంబంధిత వారు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని కొందరు కొనుగోలుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది కొనాలన్నా కూరగాయల ధరలు 40, 60, 80 రూపాయల వరకు ఉంటుందని మరికొందరు వాపోయారు. సరే ఆకుకూరలు కూడా 20 రూపాయల వరకు మూడు లేదా నాలుగు కట్టల చొప్పున ఇస్తున్నారని వారంటున్నారు. ఇందులో పాలకూర, తోటకూర, గంగవాయిలీ తదితర వంటివి ఉన్నాయని మహిళలు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కూరగాయల ధరలు తగ్గిస్తే మంచిదంటున్నారు. అదేవిధంగా ఆకుకూరల వంటి వాటిని తగ్గించాలని కొనుగోలుదారులు కోరుతున్నారు. రైతు బజార్లలో ఎంతో కొంత తక్కువగా ఉన్నా, అవి సుదూరంగా ఉంటున్నాయని, స్థానికంగా తోపుడు బండ్ల, తదితర మార్కెట్‌లలో కొనుగోలు చేస్తే వ్యవహారం ఇలా ఉందని మరికొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## బండ్లగూడను రంగారెడ్డి జిల్లాలోనే ఆదర్శ కార్పొరేషన్‌గా మారుస్తాం

### - ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్
### - రూ.కోటి 46.లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన


పనులకు శంకుస్థాపనలు చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

**నార్సింగి, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్‌ను రంగారెడ్డి జిల్లాలోనే ఆదర్శ కార్పొరేషన్‌గా మార్చేందుకు అహర్నిషలు కష్టపడుతున్నామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టీ.ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం బండ్లగూడలోని 9,10,11,18,19,20. వార్డులలో మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్‌తో కలిసి రూ.కోటి 46.లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ వారి ఇబ్బందులు తెలుసుకొని వెంటనే పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఎవరు ప్రజల మధ్యన ఉంటారో వారికే ప్రజలు ఎన్నికల సమయంలో పట్టం కడుతారని స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలో బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ ప్రజలకిచ్చిన ప్రతీ హామీని చేతలలో చేసి చూపిస్తున్నామని తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో తాగునీటి ఇబ్బందులను శాశ్వతంగా దూరం చేశామని తెలిపారు. సమైక్య పాలనలో మన మండలంలోనే రెండు జలాశయాలున్నా ఆ నీటిని మనకు ఇవ్వకుండా హైదరాబాద్ నగరానికి తరలించే వారిని, ఎండకాలంలో తాగునీటికి కూడా తీవ్ర ఇబ్బందులు పడ్డా మన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆ ర్ ప్రత్యేక చొరవ తీసుకొని దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటింటికి నల్లా కనెక్షన్ ద్వారా సురక్షితమైన తాగునీటిని సరఫరా చేయిస్తున్నారని తెలిపారు. పూర్వం భగీరథుడు స్వర్గం నుంచి గంగమ్మను భూమిపైకి తీసుకువస్తే ఇప్పుడు మన అభినవ భగీరథుడైన సీఎం కేసీఆర్ కృష్ణా,గోదావరి నదుల నుంచి పైపుల ద్వారా తెలంగాణలోని ప్రతీ ఇంటికి తాగు నీటిని సరఫ రా చేయిస్తున్నారని తెలిపారు. ప్రజలు అడుగకుం డానే ఇంటింటికి నల్లా కనెక్షన్ ద్వారా నీటిని అందించడంతో పాటు కళ్యాణలక్ష్మీ కింద రూ.లక్షా 116 ఇచ్చి బీద యువతల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం చేస్తున్నారని స్పష్టం చేశారు. ఆసరా పించన్లు, కేసీఆర్‌కిట్లు, రైతు బంధు, రైతు భీమా ఇలా అనేక సంక్షేమ పతకాలను సమర్థవంతంగా అమ లు చేస్తుండడంతో దేశంలనే మన రాష్ట్రం అగ్రగా మిగా నిలుస్తుందన్నారు. మన బాగు కోసం పని చేస్తున్న టీఆర్ఎస్ పార్టీని మనమంతా ఆదరించాలని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా విలువైన ఓట్లు వేయాలని, ప్రతిపక్షాల మాటలు నమ్మకూడదని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ప్రజలకు సూచించారు. కమీషనర్ వేణుగోపాల్‌రెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు రాందాస్ ముదిరాజ్, టీఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, కార్పొరేటర్లు శ్రీలతగౌడ్, సాగర్‌గౌ డ్, నిఖిలా సంగారెడ్డి, పాపయ్య యాదవ్, గోపాల్ ముదిరాజ్, నాగరాజు, సుమన్‌గౌడ్, రాజు పాల్గొన్నారు.

## చండూర్ మండల ఎన్నికల పరిశీలకులుగా ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ

**కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** చండూరు మండలం ఎన్నికల పరిశీలకులుగా శేరిలింగం పల్లి శాసనసభ్యులు ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ నియమితుల య్యారు. మునుగోడు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా గురువారం అరికెపూడి గాంధీ చండూరు మండలం లోని పులిమేల గ్రామం ఇంచార్జ్ శాసనసభ్యులు కృష్ణ మోహన్‌రెడ్డితో కలిసి మునుగోడు ఉప ఎన్నికల్లో తెరాస పార్టీ బలపర్చిన అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయమే లక్ష్యంగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ గాంధీ మాట్లాడుతూ జిల్లా మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికల్లో భాగంగా చండూర్ మండల ఎన్నికల పరిశీలకుడిగా ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రివర్యులు కెటిఆర్‌ల ఆదేశాల మేరకు విధులు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ అవకాశం కలిపించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని ప్రభుత్వవిప్ గాంధీ పేర్కొన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో తెరాస పార్టీ బలపర్చిన అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని అన్నారు. రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే తెరాస పార్టీకి శ్రీరామరక్ష అని పేర్కొన్నారు.అదేవిధంగా నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ భూతాన్ని మిషన్ భగీరథ ద్వారా తరిమికొట్టిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఎనిమిది ఏండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు తెలిపారు. ఈ ఉప ఎన్నికల్లో తెరాస పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అత్యధిక భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ప్రభాకర్‌రెడ్డి విజయాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కానుకగా ఇస్తామని గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, సంజీవరెడ్డి, రఘునాథ్‌రెడ్డి, తెరాస నాయకులు వెంకటేష్, గురుచరణ్‌దుబే, బల్లా నరేందర్ పాల్గొన్నారు.


టిఆర్ఎస్ శ్రేణులతో ప్రభుత్వవిప్ గాంధీ

## మునుగోడులో టిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డి గెలుపు తథ్యం

### - డిఎంసి తెరాస అధ్యక్షులు సంజీవరెడ్డి

**దుండిగల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని దుండిగల్ మున్సిపల్ తెరాస అధ్యక్షులు మద్దికుంట సంజీవరెడ్డి అన్నారు. గురువారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి తంగిడిపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ తెరాస ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాసంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటు అభ్యర్థించారు. ఈసందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న తెరాస పార్టీకి మునుగోడు ప్రజలు అడగడుగునా ఘనస్వాగతం పలుకుతూ తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారన్నారు. మునుగోడు గడ్డపై గులాబీ జెండా రెపరెపలాడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు మురళి, అశోక్, మల్లేష్, నాగరాజు, లింగస్వామి, ముత్యాలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.


మహిళను ఓటు అభ్యర్థిస్తున్న సంజీవరెడ్డి


మేయర్ గద్వాల విజయలక్ష్మికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న శ్రీ భాగ్యలక్ష్మీ మందిరం ట్రస్టీ శశికళ

## దీపావళి ఉత్సవాలలో పాల్గొనాలని కోరుతూ మేయర్‌కు ఆహ్వానం

**చార్మినార్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** జిహెచ్‌ఎంసి మేయర్ గద్వాల విజయ లక్ష్మీని గురువారం చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరం ట్రస్టీ శశికళతో పాటు మందిరం కమిటి ప్రతి నిధులు కలిశారు. చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరంలో ఈ నెల 23వ తేదీ నుంచి 27వ తేదీ వరకు జరగనున్న దీపావళీ మహోత్స వాలలో పాల్గొనాలని కోరుతూ నగర మేయర్‌గద్వాల విజయ లక్ష్మీకి చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మీ మందిరం ట్రస్టీ శశికళ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో మం ది రం కమిటి ప్రతినిధులు సూర్యప్రకాష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## వేద పండితుల ఆధ్వర్యంలో మహాగణపతి హోమం

**సంజీవరెడ్డి నగర్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** తమిళనాడు చిదంబరం ఆలయ వేద పండితుల ఆధ్వర్యంలో సాఫ్ట్‌వేర్ వెంకటరామంజుల దంపతులు మహాగణపతి హోమం, మహా చండి హోమం, పూర్ణాహుతి గురువారం వైభవంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య వెంకటరామ కుటుంబ సభ్యులు, బంధు మిత్రుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరామ మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యులతో గణపతి హోమం, మహా చండీ హోమం, పూర్ణాహుతి తమిళనాడు చిదంబర ఆలయ వేద పండితులతో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. సాయి రఘు, పుచ్చకాయల శ్రీనివాస్, వినయ్‌కుమార్, బల్కంపేట రేణుక ఎల్లమ్మ ఆల య డైరెక్టర్ శ్రీనివాస్‌గౌడ్, సుధాకర్‌గౌడ్ పాల్గొన్నారు.


హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

## దోపిడీ వ్యవస్థపై పాటను తూటాగా పేల్చిన ప్రజాకవి సుద్దాల హనుమంతు

### - డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

**చిక్కడపల్లి, అక్టోబరు 13, ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ పోరాట సమరంలో గజ్జెకట్టి ప్రజలను పోరాటపథంవైపు నడిపించిన ప్రజాకవి, పాటల రచయిత సుద్దాల హనుమంతు అని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. దోపిడీ వ్యవస్థ నుంచి విముక్తికి, బలహీనవర్గాలు స్వేచ్ఛ, సమానత్వం కావాలని ప్రజల పదాలతో పాటలు రాసి తూటాలను పేల్చిన ప్రజాభ్యుదయ కవి సుద్దాల అని అన్నారు. గురువారం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ఎందరో మహానుభావుల మధురస్మృతులల భాగంగా గానసభ అధ్యక్షుడు కళావిఎస్. జనార్దనమూర్తి అధ్యక్షతన ప్రజాకవి సుద్దాల హనుమంతు వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన వకుళాభరణం కృష్ణమోహన్‌రావు మాట్లాడుతూ సుద్దాల రాసిన 'పల్లెటూరి పిల్లగాడా....పసుల గాసే మొనగాడా' నేటికీ నాటి వెనుకబడిన తెలంగాణ పరిస్థితులను అద్దం పట్టేలా కనిపిస్తూనే ఉందన్నారు. రైతాంగ సాయుధ పోరాటంలో, హక్కుల సాధన ఉద్యమాల్లో పాటను ఆయుధంగా ఎక్కుపెట్టేకలాన్ని కదం తొక్కించి, గళాన్ని వినిపించిన సమరయోధుడు సుద్దాల హనుమంతు అని అన్నారు తన సాహిత్యాన్ని ప్రజాకళాలతో, ప్రజా ఉద్యమంగా మలచి విరోచిత సమరపంథాకు ఊపిరిపోసిన ప్రజా వాగ్గేయకారుడు సుద్దాల అని అన్నారు. నిన్నటి తెలంగాణ ఉద్యమంలో 'ధూం ధామ్' తో కదం తొక్కిన గాయ కవులు, కళాకారులకు సుద్దాల హనుమంతు ప్రేరణ అని అన్నారు. సుద్దాల తన సాహిత్యంను పేరు ప్రఖ్యాతల నిమిత్తం కాకుండా ప్రజల కోసం సృష్టించారన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వర్ధిల్లాలని, ప్రజా అవసరాలు నెరవేరాలని, ప్రజా కళలు సమాజహితంకు దోహదం కావాలని ఆకాంక్షించారు. ఆ దిశగా జీవితాన్ని అంకితం చేసే బ్రతికున్నంత ఆలం కృషి చేశారన్నారు. తాను నమ్మిన రాజకీయ సిద్దాంత వ్యవస్థలు తనను గుర్తించకపోయినా, ప్రజలు ఆయనను తమ గుండెల్లో పెట్టుకోవడం గమనించదగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవిఆర్ కల్చరల్ ఫౌండేషన్ అధ్యక్షుడు గుదిబండి వెంకటరెడ్డి, గానసభ సంయుక్త కార్యదర్శి తాళ్ళపల్లి చక్రపాణి, మిమిక్రి కళాకారుడు మల్లం రమేశ్ తదితరులు పాల్గొన్నారు.


నివాళులు అర్పిస్తున్న వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

## ఎన్టీఆర్, ఘంటసాల శతజయంతి ఉత్సవాలు

**చిక్కడపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** బాలాజీ మ్యూజికల్స్ అధినేత రామోజీ ఆధ్వర్యంలో చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ఎన్టీఆర్, ఘంటసాల శతజయంతి ఉత్సవాలను నిర్వహించిన సినీ సంగీత విభావరి అందరిని మంత్రముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి, మల్కాజిగిరి కోర్టు విశ్రాంత జడ్జ్ బూర్గుల మధుసూదన్ తదితరులు పాల్గొని అద్భుతంగా గానం చేసిన గాయనీ గాయకులను సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సినీసంగీత విభావరిలో రామోజీతో పాటు కనకరత్నం, సంపత్‌కుమార్, వెంకటరావు, రమేశ్‌కుమార్, రామకృష్ణ, నరసింహా, వేణుగోపాల్, సురేశ్‌బాబు తదితరులు అద్భుతంగా గానం చేశారు. ఇదే కార్యక్రమంలో ప్రఖ్యాత గాయనీ లతామంగేష్కర్ 93వ జయంతి సందర్భంగా ఆమె ఆలపించిన పాటలను కూడా గాయనీ గాయకులు పాడారు.


గాయనీ గాయకులను సత్కరించిన దృశ్యం

## సర్వే నెం 74లోని భూములన్నీ ప్రభుత్వానివే

### - మాధవిరెడ్డి

**కంటోన్మెంట్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** మారేడ్‌పల్లి మండలం మహేంద్రహిల్స్ సర్వే నెం 74లో ఉన్న 306 ఎకరాల స్థలం ప్రభుత్వ రికార్డుల ప్రకారం ప్రభుత్వానికి చెందిందని మారేడ్‌పల్లి తహశీల్దార్ కె.మాధవిరెడ్డి తెలిపారు. అయితే 167బై 96 ల్యాండ్ గ్రాబింగ్ కోర్టులో ప్రభుత్వానికి అనుకూలంగా 2010లో తీర్పు రాకపోవడంతో హై కోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు తహశీల్దార్ తెలిపారు. ప్రస్తుతం చదును చేస్తున్న స్థలంలోకి రెవెన్యూ అధికారులు రాకూడదని కోర్టు ఆర్డర్ ఉండడంతో పనులను అడ్డుకోవడం లేదని ఆమె తెలిపారు.

## అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పది

### - జంపన ప్రతాప్


అన్నదానం చేస్తున్న జంపనప్రతాప్ తదితరులు

**కంటోన్మెంట్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** అన్నిదానాల్లో కన్న అన్నదానం చాలా గొప్పదని, అందువల్ల ఆకలి మంటలతో అలమటిస్తున్న నిరుపేదలకు అన్నదానం చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. గురువారం సంకష్ట హారచతుర్థిని పురస్కరించుకొని బోయిన్‌పల్లి చౌరస్తా సమీపంలో విద్యా గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపి పేదలకు అన్నదానం చేశారు. టింకూ గౌడ్, అజయ్ యాదవ్, దయానంద్ యాదవ్, శేషిరాజు యాదవ్, పెరుక మహేందర్ పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో స్వచ్ఛభారత్

**చిక్కడపల్లి :** అశోక్‌నగర్ నగర కేంద్ర గ్రంథాలయం ఆవరణలో టెలికం శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 'స్వచ్ఛభారత్' కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు ఆ సంస్థ పిఆర్ఓ ఆనందకుమార్ వివరించారు. స్పెషల్ క్యాంపెయిన్–20 పేరుతో నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయం ఆవరణలో శుభ్రంగా తీర్చిదిద్దడం జరుగుతుందని, టెలికం శాఖ తెలంగాణ ఛీఫ్ కంట్రోలర్ ఆఫ్ ఎకౌంట్స్ ఆర్‌కె. సింగ్, జాయింట్ కంట్రోలర్ సిఎం.సంపార్, నగర కేంద్ర గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ప్రసన్న రామ్మూర్తి పాల్గొంటారన్నారు.

## మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి విజయం ఖాయం

### - మంత్రి తలసాని

**బేగంపేట, అక్టోబరు 13, ప్రభాతవార్త :** మునుగోడు నియోజక వర్గ ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి విజయం ఖాయం అని పశు సంవర్ధక, మత్స్య, పాడిపరిశ్ర మల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ధీమా వ్యక్తం చేసారు. గురువారం సనత్‌నగర్‌లో 3.87 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం వచ్చిన తరువాతనే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తుందని చెప్పారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఫ్లోరిన్ బారిన పడి అనేక మంది అంగ వికలురుగా మారారని, అనారోగ్యంతో బాధపడేవారని, మిషన్ భగీరధ కార్యక్రమంతో సురక్షితమైన త్రాగునీటిని ఇంటింటికి సరఫరా చేయడం వలన ఫ్లోరిన్ సమస్యకు శాశ్విత పరిష్కరించడం జరిగిందని అన్నారు. 50 సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఫ్లోరిన్ సమస్యను ఎందుకు పరిష్కరించలేదని మంత్రి తలసాని ప్రశ్నించారు. హుజూరాబాద్, దుబ్బాక నియోజకవర్గాల్లో గెలిచిన బిజేపీ ఎమ్మెల్యేలు కేంద్ర ప్రభుత్వం నుంచి ఎన్ని నిధులు తీసుకుని వచ్చారో, ఎంత అభివృద్ధి చేసారో చెప్పాలని మంత్రి డిమాండ్ చేసారు. రాజగోపాల్ రెడ్డి అనే వ్యక్తి స్వార్థం వలన మునుగోడ్‌కు ఉప ఎన్నికలు వచ్చాయని అన్నారు. మునుగోడు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి టీఆర్ఎస్ తోనే సాధ్యమని, ముఖ్యమంత్రి పాలనపై ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని చెప్పారు. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న టీఆర్ఎస్ పార్టీ వెంటే ప్రజలు ఉన్నారని, మునుగోడు ఉప ఎన్నికలలో టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేదుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని మంత్రి తలసాని అన్నారు.


మీడియాతో మాట్లాడుతున్న మంత్రి తలసాని


### వైజ్ఞానిక ప్రదర్శనలు మేధస్సును పెంచుతాయి : లక్ష్మణ్‌రావ్

**నార్సింగి, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల మేధస్సుకు పదును పెడ్తాయని విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి ఆయాచితుల లక్ష్మణరావ్ పేర్కొన్నారు. సుమారు వెయ్యి మంది విద్యార్థులు పాల్గొన్న ఈ వైజ్ఞానిక ప్రదర్శనను ఆహుతులంతా ఆసక్తిగా తిలకించారు. చిన్నారుల ప్రదర్శనలను చూసి ఆనందాశ్చర్యాలకు గురయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మణ్‌రావ్ మాట్లాడుతూ ప్రస్తుతం విజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతు ముందుకెళ్తుందన్నారు. మనకు అందుబాటులో ఉన్న పరికరాలతోనే అద్భుతమైన వస్తువులను తయారు చేసి అందరిచేత శభాష్ అనిపించుకుంటున్నారు. ఇంటర్‌నెట్, యూట్యూబ్‌లలో అనేక విషయాలను శోధించి తెలుసుకునే అవకాశం ఉందన్నారు. నూతన అధ్యయనములు చేసి, శోధించి, పరిశోధనలు చేసి కొత్త ఆవిష్కరణలు చేయాలని విద్యార్థులకు సూచించారు. శిశుమందిర్ పూర్వ విద్యార్థి, తెలంగాణ పోలీసు అకాడమి డిప్యూటీ డైరెక్టర్ రావుల గిరిధర్ మాట్లాడుతూ చిన్నారులు తయారు చేసిన నమూనాలను చూస్తే వీరిలో భావి శాస్త్రవేత్తలు కనిపిస్తున్నారని తెలిపారు. విజ్ఞానం ఏ ఒక్కరి సొంతం కాదని, శోధించి నూతన ఆవిష్కరణలు చేసి భారతజ్యోతి ఖ్యాతిని అవని అంతటికి చాటాలని పిలుపునిచ్చారు. విజ్ఞాన నమూనాలను తయారు చేసిన విద్యార్థుల ప్రతిభను చూసి న విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్‌రెడ్డి పలువురికి బహుమతులు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య క్షేత్ర విజ్ఞాన మేళ ప్రముఖ్ హోన్నుంగూర్, అధ్యక్షులు డాక్టర్ చామర్తి ఉమా మహేశ్వర్‌రావ్, ప్రాంత శైక్షణిక్ ప్రముఖ్ కృష్ణమాచార్యులు, సాంభశివరావ్, బొద్దు శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలు కూల్చివేతలు

**దుండిగల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** ప్రజాప్రయోజనాల కోసం కేటాయించిన స్థలంలో వెలసిన అక్రమ నిర్మాణాలను గురువారం రెవెన్యూ అధికారులు నేలమట్టం చేశారు. గండిమైసమ్మ-దుండిగల్ మండలం, మల్లంపేట లోని సర్వేనంబర్ 170లో జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎం ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి ప్రభుత్వం నాలుగు ఎకరాల ఒక గుంట స్థలాన్ని కేటాయించింది. సదరు స్థలంలో జిహెచ్‌ఎంసి హౌసింగ్‌బోర్డు ఆధ్వర్యంలో ఫేజ్-1లో 15బ్లాక్‌లు, ఫేజ్-2లో 9బ్లాక్‌లు జి+2 అంతస్థులతో నిర్మించి లబ్దిదారులకు అందజేశారు. ఇండ్ల నిర్మాణ సమయంలో 2బోరు బావులు, రెండు సెప్టిక్ ట్యాంక్‌లు నిర్మించడంతో పాటు భవిష్యత్తు అవసరాల కోసం కొంతమేర స్థలాన్ని కేటాయించారు. అయితే ఖాళీగా ఉన్న సదరు స్థలంపై స్థానికంగా ఉన్న నాయకుల కన్నుపడింది. అంతే వేగంగా ప్రజాప్రయోజనాల స్థలాన్ని ఆక్రమించి గదులను నిర్మించారు. ఈవిషయమై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు అందాయి. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన టౌన్‌ప్లానింగ్, ఎంటిఎఫ్, డిటిఎఫ్ విభాగాలు పట్టించుకోలేదు. అయితే సమాచారం అందుకున్న రెవెన్యూ యంత్రాంగం వేగంగా స్పందించారు. గురువారం ఉదయం సదరు స్థలాన్ని పరిశీలించి జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎంకు కేటాయించిన స్థలంలో అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు గుర్తించిన గిర్దావర్ భారతి వాటిని నేలమట్టం చేయించారు. పక్కనే ఉన్న ప్రభుత్వ స్థలంలోనూ నాలుగు బేస్‌మెంట్లు నిర్మాణంలో ఉండగా వాటిని తొలగించారు. ఈసందర్భంగా భారతి మట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించబోమన్నారు. అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈకూల్చివేతల్లో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


కూల్చివేయిస్తున్న ఆర్ఐ భారతి


అభివాదం చేస్తున్న వీరస్వామిగౌడ్, సిద్దార్థగౌడ్, రాములుగౌడ్ తదితరులు

## టిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్‌లు బిసిలను మోసం చేశాయి

### మునుగోడులో బలమైన బహుజన బిడ్డను గెలిపించాలి
### గౌడసంఘాల జేఏసీ పిలుపు

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త :** మునుగోడు ఉప ఎన్నికల్లో మూడు ప్రధాన పార్టీలు బలమైన ఓటుబ్యాంకు ఉన్న బిసి వర్గాలను మోసం చేశాయని బిసిలలో బలమైన అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గౌడసంఘాల జేఏసీ నాయకులు అన్నారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం వ్యవస్థాపకులు జక్కే వీరస్వామి, గోపా నుంచి వంగా రాములుగౌడ్, జైడైవర్స్ సంఘం అధ్యక్షులు ఉసిరికాయల సిద్దార్థగౌడ్, గౌడసేన వ్యవస్థాపక అధ్యక్షులు మోర్ల ఏడుకొండలు గౌడ్ తదితరులు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు ఉప ఎన్నికల్లో బిజెపి, టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బిసిలను మోసం చేశాయన్నారు. ఈనేపథ్యంలో మునుగోడులో గౌడ్‌లకు అవమానం జరిగినా ..పలుగౌడ సంఘాలు నాయకులు జాతిని ఒక పార్టీకి తాకట్టు పెట్టడం సిగ్గుచేటన్నారు. ఈకార్యక్రమంలో గౌడసంఘాల నాయకుకులు మొగిలిగౌడ్, ఉపేందర్‌గౌడ్, విజయ్ గౌడ్ పాల్గొన్నారు.



కంగ్టిలో గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

## 6వ వార్డు సభ్యుడు కొంకే గణపతి ఏకగ్రీవంగా ఎన్నిక

**కంగ్టి, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** డిపిఓ, డిఎల్‌పిఓ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన కంగ్టి గ్రామపంచాయతీలో రెండవ చెక్కు పవర్ గురుంచి గతంలో ఎంపీఓ ఇబ్రహీం విధులు నిర్వహించారు. గత రెండు సంవత్సరాల నుండి సర్పంచ్ పూజ ముదిరాజ్ చనిపోవడంతో ఆ బాధ్యతలన్ని ఉప సర్పంచ్ నర్సమ్మ, ఎంపీఓకు అధికారం ఉండేదని, ఆయన స్థానంలో కంగ్టి గ్రామ 6వ వార్డు సభ్యుడైన కొంకే గణపతిని పై అధికారుల ఆదేశాల మేరకు గ్రామసభ నిర్వహించి వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి రమేష్ సమక్షంలో గ్రామసభ నిర్వహించి ఏకగ్రీవంగా గురువారం నాడు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లోకి చేరిన కంగ్టి మండల వీఆర్ఏలు



డిటి తాహసిల్దార్‌కు జయినింగ్ లేటర్‌ను అందజేస్తున్న కంగ్టి మండల వీఆర్ఏలు

**కంగ్టి, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** కంగ్టి మండల పరిధిలోని గత 80 రోజుల నుండి వీఆర్ఏలు నిరవధిక సమ్మెలు నిర్వహించుకుంటు విధులకు దూరంగా ఉన్నారు. బుధవారం నాడు వీఆర్ఏ సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరిపి వారి డిమాండ్లను పరిష్కరించడానికి సుముకంగా ఉందని తెలియజేడంతో గురవారం నాడు డిటితాహసిల్దార్ జుబేర్ హైమద్ సమక్షంలో కంగ్టి మండల వీఆర్ఏలు అందరూ తిరిగి విధులకు హాజరవుతున్నట్లు జయినింగ్ లేటర్‌ను అందజేయడం జరిగింది. వీఆర్ఏల డిమాండ్లు పరిష్కరిస్తామని ప్రభుత్వం హామినివ్వడంతో వీఆర్ఏలు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యుత్‌ను చౌర్యం చేస్తున్న ఇద్దరి అరెస్టు

**సంగారెడ్డి (కోహీర్), అక్టోబరు 13, ప్రభాతవార్త:** విద్యుత్ చౌర్యా నికి పాల్పడుతున్న ఇద్దరిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేసినట్లు టిఎస్ ఎస్‌పిడిసి ఎల్ విజిలెన్స్ సంగారెడ్డి ఇన్స్‌పెక్టర్ పి రామ చంద్రయ్య పేర్కొన్నారు. రామచంద్రయ్య కథనం ప్రకారం... కోహీర్ మండల పరిధిలోని బడంపేట, పర్శపల్లి గ్రామాల్లో అక్రమంగా విద్యు త్‌ను వాటర్ ప్లాంట్‌కు డొమెస్టిక్ మీటర్‌తో కమర్షియల్ పనులకు విద్యుత్‌ను వాడుకుంటున్న బడంపేట గ్రామానికి చెందిన నంది నా గన్న, పర్శపల్లి గ్రామంలో ఇంటికి మీటరు లేకుండానే మేతరి తుక్క య్య విద్యుత్ స్థంబం నుంచి దొంగచాటుగా కనెక్షన్ పొందినందుకు ఇరువురిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి సంగారెడ్డిలోని ఫస్ట్ క్లాస్ జడ్జి ముందు హాజరు పర్చామన్నారు.

## ఈతకు వెళ్లి విద్యార్థి మృతి



విద్యార్థి మృతదేహాన్ని వెలికి తీస్తున్న దృశ్యం

**సంగారెడ్డి, అక్టోబరు 13, ప్రభాతవార్త:** స్నేహితులతో కలిసి సరదాగా ఈత కొట్టేందుకు వెళ్లిన విద్యార్థి మృతి చెందినసంఘటన జహీరాబాద్ పట్టణ సమీపంలో పస్తాపూర్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన తుము కుంట ప్రశాంత్ తన స్నేహితులతో కలసి గ్రామ సమీపంలో ప్రవహిస్తున్న నారింజ వాగులో ఈతకు వెళ్లాడు. ఈత ఆడుతుండగా ప్రమాదావశాస్తు నీటిలో మునిగి మృతి చెందాడన్నారు. విషయం తెలుసు కున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## బాలికల కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు



మాట్లాడుతున్న సూరి క్రిష్ణ

**సంగారెడ్డి (మొగుడంపల్లి), అక్టోబరు 13, ప్రభాతవార్త:** మండల లీగల్ సర్వీసెస్ కమిటి జహీరాబాద్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన మొగుడంపల్లిలో గురువారం తెలంగాణ గిరిజన బాలికల రెసిడెన్షియల్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జహీరాబాద్ సీనియర్ సివిల్ జడ్జి సూరి క్రిష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థి దశ కీలకమైందని, చెడుకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో రోజులు గడపాలన్నారు. ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు అంకిత భావంతో విద్యను అందుకోవాలన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ సంతోష కుమార్‌సాగర్, న్యాయవాదులు మాణెప్ప, రుద్రయ్యస్వామి, లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్

**సంగారెడ్డి, అక్టోబరు 13, ప్రభాతవార్త:** మండలంలోని మేదపల్లి గ్రామానికి చెందిన రైతు వీరన్న అనారోగ్యంతో తిరిగిరాని లోకాలకు చేరిపోవడంతో బాధిత కుటుంబాన్ని సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ గురు వారం ఓదార్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భీమా పథకంలో రైతు కుటుంబానికి మూడు రోజుల్లోనే 5లక్షల రూపాయల భీమా అందేలా చేసిన వ్యవసాయ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగమేశ్వర్ పాటిల్ పాల్గొన్నారు.

### ఎలాన్ ప్రో ఫ్రోజు ప్రారంభం

అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐస్క్రీమ్ మార్కెట్‌లో భారతదేశం ఒకటి. ఈ అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌లో ఒక ముఖ్యమైన స్థానాన్ని ఆక్రమించే లక్ష్యంతో భారతదేశం ప్రముఖ వాణిజ్య శీతలీకరణ సంస్థ ఎలాన్ ఇడియన్ ఐస్క్రీమ్ కాంగ్రెస్ అండ్‌ఎక్స్ పోటోసాంకేతికంగా అభివృద్ధి చెందిన ఐస్క్రీమ్ క్యాబినెట్లతో సహాదాని మొత్తం శ్రేణిరిటైల్ శీతలీకరణ ఉత్పత్తులను ప్రదర్శిస్తుంది. ఎలాన్ ప్రోస్టాల్‌ను కొత్తగా ప్రారంభించిన బ్రాండ్ మస్కట్-ఫ్రోజో కూడా సందర్శిస్తుంది.

# సర్పంచులకు తెలియకుండానే ప్రతిపాదనలు పంపుతారా!

### -మండల సభలో అధికారులపై సభ్యుల ఆగ్రహం

**సంగారెడ్డి, అక్టోబరు 13, ప్రభాతవార్త:** గ్రామాల్లో నిర్వహించే అభివృద్ధి పనులపై ఆయా గ్రామాల సర్పంచులు తీర్మానించిన పనులనే ప్రతిపాదనలుగా పంపాల్సి ఉన్నా సర్పంచులకు తెలలియకుండానే అధికారులు ప్రతిపాదనలు ఎలా పంపుతారని మండల సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశంలో సభ్యులు కొత్త పనులకు అధికారులు ప్రతిపాదనలు చేసే ముందు గ్రామ సర్పంచులను సంప్రదిస్తే గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను తెలిపే అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. శేఖాపూర్ ఎంపిటిసి సభ్యులు నరసింహులు తమ గ్రామంలోని చెరువులకు మరమ్మత్తులు చేయాలని పలు మార్లు విన్నవించినా ఫలితం లేదని, ఇరిగేషన్ అధికారులు ఇకనైనా స్పందించాలని డిమాండ్ చేశారు. అల్గోల్, మల్చెల్మ గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు సక్రమంగారావడం లేదని ఆయా గ్రామాల సర్పంచులు విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పంచాయితీకి నిధులు మంజూరు చేయకపోడంతో పంచాయితీ కార్మికులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేకుండా పోతోందని కొత్తూర్(బి) సర్పంచ్ జగన్మోహన్ ఆందోళన వ్యక్తం చేశారు. రెవిన్యూకు సంబంధించిన విషయాలపై ఎంపిపి ఉపాధ్యక్షులు రాములు సభలో



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి

ప్రస్తావించడంతో తహసీల్దార్, ఎంపిపి ఉపాధ్యక్షులు మధ్య తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి బాటలు వేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని ఎంపిపి అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు నాగిశెట్టి రాథోడ్, ఎంపిడిఓ బి సుమతి, తహసీల్దార్ నాగేశ్వర్‌రావు,ఎంపిఓ మహేశ్వర్‌రావు, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## ప్రణాళిక బద్ధంగా కాలనీల్లో అభివృద్ధి పనులు

### -పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరువు, అక్టోబరు 13, ప్రభాతవార్త:** జిహెచ్ఎంసి పరధిలో నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీల్లో ప్రణాళిక బద్దగా మౌలిక వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తున్నట్లు పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. పటాన్‌చెరువు డివిజన్ పరిధిలోని బండ్లగూడలో 58లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని కాలనీల్లో అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తూ వస్తున్నట్లు పేర్కొన్నారు. బండ్లగూడలో బస్తీ దవాఖానాను అందుబాటులోకి తెచ్చామన్నారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పథకంతో రక్షిత మంచినీటిని సరఫరా చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ ఎంపిపి అధ్యక్షులు యాదగిరి యాదవ్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు అఫ్జల్, నాయకులు గోపాల్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి

**పటాన్‌చెరువు, అక్టోబరు 13, ప్రభాతవార్త:** మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో ఉండగలగుతారని పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని రామేశ్వరం బండ వీకర్ సెక్షన్ కాలనీలో జెకె ఫెన్నార్ పరిశ్రమ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ఇందిరా క్రాంతి పథకంలో వృత్తి శిక్షణ నైపుణ్య కేంద్రాలు నిర్వహించడంతో పాటు రుణాలు అందిస్తున్నారన్నారు. మహిళల అభ్యున్నతికి జికె ఫెన్నార్ పరిశ్రమ యాజమాన్యం మందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధరణి అంతిరెడ్డి, పంచాయితీ పాలక వర్గ సభ్యులు, ఐకెపి ఎపియం శ్రీనివాస్, టిఆర్ఎస్ నాయకులు, పరిశ్రమ ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బందికి రేయిన్ కోట్‌ల పంపిణీ

**సంగారెడ్డి టౌన్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** జిల్లా పోలీసు సిబ్బందికి రేయిన్ కోట్‌లు, స్వెట్టర్లు, దోమ తెరలు పంపిణి చేశారు. డిజిపి మహేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు గురువారం జిల్లా పోలీసులకు అందచేసినట్లు ఎస్పీ రమణకుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది ఎడకన, వాననక, చలిలో విధులు నిర్వహిస్తుంటారని, సిబ్బంది అనారోగ్యానికి గురికాకుండా ఉండేందుకు వస్తువులను అందచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఉష విశ్వనాథ్, సంగారెడ్డి, పటాన్‌చెరువు, జహీరాబాద్, నారాయణఖేడ్ డిఎస్‌పిలు రవీంద్రారెడ్డి, భీమ్‌రెడ్డి, రఘు, బాలాజీ ఏఆర్ డియస్‌పి జనార్ధన్, ఆర్ఐ క్రిష్ణ, ఆర్‌యస్ఐ మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడులో గెలిచేది కాంగ్రెసే



మాట్లాడుతున్న ఆవుల గోపాల్‌రెడ్డి

**చిన్నశంకరంపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** రాబోయే మునుగోడు ఎన్నికల్లో గెలిచేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఆ పార్టీనాయకుడు, మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ ఆవుల గోపాల్‌రెడ్డి అన్నారు. గరువారం ఆయన మాట్లా డుతూ ఉపఎన్నికల్లో బిజెపి,టీఆర్ఎస్ పార్టీలకు మునుగోడు ప్రజలు బుద్ది చెప్పడం తధ్యం అన్నారు. అమలు కానీ హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్‌కు మునుగోడు ఉప ఎన్నిక గుణపాఠం కావాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతిని గెలిపించడానికి మునుగోడు ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసిన చివరగా గెలిచేది కాంగ్రెస్ పార్టీనే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## పేదలకు సిఎం రిలీఫ్‌ఫండ్ వరం

**తొగుట, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిదని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బక్క కనకయ్య, మాజీ మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు చిలివేరి మల్లారెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని జప్తిలింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గడిలా దేశాయ్‌రెడ్డికి రూ.56000 సిఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం రిలీఫ్ ఫండ్ పేదలు కార్పోరేట్ అసుపత్రుల్లో చికిత్సలు చేయించుకోవడానికి ఎంతో ఉపయోగపడు తుందన్నారు. సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించిన ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పులిందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బ్యాంకు, స్త్రీ నిధి రుణాలను 80 శాతం లక్ష్యం పూర్తి చేయాలి

### జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ జయశ్రీరాజ్

**సంగారెడ్డి, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** గుమ్మడిద మండలం వీరన్నగూడెం, బొంపతల్లి గ్రామాలలో మహిళా సంఘాల సభ్యులు బ్యాంక్ వివో నుండి రుణాలు తీసుకోని చేపడుతున్న ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా ప్రాజెక్టు మేనేజర్ జయశ్రీరాజ్ గురువారం నాడు తనిఖీ చేసి సభ్యులతో తీసుకున్న రుణాలు, వ్యాపార కార్యక్రమాల గురించి మాట్లాడటం జరిగింది. అనంతరం సీసీలతో సమీక్ష నిర్వహించి జిల్లా పాలనాధికారి ఆదేశాను సారము అక్టోబర్ నెలాఖరు వరకు బ్యాంకు, స్త్రీ నిధి రుణాలను 80 శాతం లక్ష్యము పూర్తి చేయాలనీ ఆమె సూచించారు.ఏపీఎం శివ కుమార్, సీసీలు సుజాత, వారలక్ష్మి, మెహరున్నీసా, విఓఏలు వినయ ఉన్నారు.



ఆసరా ఆలన పాలన కోసం అందుబాటులోకి రానున్న వాహనాలు

## సర్కారు ఆసుపత్రిపై ఆత్మవిశ్వాసం నింపే ఆసరా ఆరోగ్య సేవలు

### మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిఎం కెసిఆర్ మార్గనిర్దేశంతో మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రత్యేక చొరవ తీసుకొని వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి ప్రజారోగ్యానికి ప్రాధాన్యత తెస్తున్నారు. రాష్ట్రంలో దీర్ఘకాలిర వ్యాధులతో బాధపడుతున్న వారితో పాటు వయో వృద్దులకు ఒక వైపు అలనాగా అసుపత్రిలోనే సేవలు అందించే గొప్ప కార్యక్రమం సిద్దిపేట ప్రభుత్వం అసుపత్రిలో ప్రారంభం కానుంది. త్వరలోనే మంత్రి తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా ప్రారంభించడానికి తగు ఏర్పాట్ల చేస్తున్నారు. వృద్దాప్యంలో ఉన్న దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వ్యాధి గ్రస్తులకు చివరి శ్వాసలో కూడా అత్మీయ భరోసా.. అత్మవిశ్వాసం నింపే కేంద్రాన్ని మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రత్యేక చొరవతో ఏర్పాటు చేయనున్నారు. సిద్దిపేట జీజీహెచ్‌లోని 4వ ఫ్లోర్‌లో పాలియేటివ్ కేర్ కేంద్రాన్ని ఏడు బెడ్ల కెపాసిటితో ఏర్పాటు చేస్తున్నారు. ఈ కేంద్రం ద్వారా దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడే వారికి సేవలు అందించనున్నారు. క్యాన్సర్, పక్షవాతం, రోడ్డు ప్రమాదంలో మంచానికే పరిమితమైన వారికి ఈ కేంద్రంలో సేవలు అందిచనున్నారు. క్యాన్సర్ ఇతర దీర్ఘకాలిక బాధిత కుటుంబాలకు మానసిక స్థైర్యం పెంపొందించేలా కౌన్సిలింగ్ చేస్తారు. వ్యాధి తీవ్రతను బట్టి అసుపత్రిలో చికిత్స పొందాల్సిందిగా సూచనలు చేస్తారు. కేంద్రం పేదలకు ఎంతో మేలు చేస్తుంది. అత్యవసరమైతే కేర్ సెంటర్‌లోనే జాయిన్ చేసుకొని రెండు నుంచి మూడు వారాల పాటు పౌష్టికాహారంతో పాటు మందులు ఉచితంగా అందించనున్నారు. సిద్దిపేటలో పాలియేటివ్ కేర్ కేంద్రం అందుబాటలోకి రానుండడంతో దీర్ఘకాలిక రోగులకు ఎంతో మేలు చేకూరుంది. కేంద్రంలో ఒక పాలిటివ్ కేర్ ఫిజిషియన్‌తో పాటు ఫిజియో థెరఫిస్టు, 5 గురు స్టాఫ్ నర్సులు ఉంటారు. కేంద్రంతో పాటు అవసరమైతే ఇంటింకి వెళ్లి వీరు శిక్షణ ఇస్తారు.

### అరోగ్యానికి ఆసరాగా.

తెలంగాణ రాష్ట్రంలోనే వయోవృద్దులకు తొలిసారిగా సేవలు అందించడానికి ఫిజియోథెరఫి, ఇంటి వద్దకు వెళ్లి సేవలు అందించేందుకు ప్రత్యేకంగా వాహనం ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వ అసుపత్రిలో చికిత్స పొందిన వారికి అలనా వాహనంలో 3 రోజులోకోసారి ఇంటికి వెళ్లి అవసరమైన చికిత్సలు అందిస్తారు. అసరా వాహనం ద్వారా ఇంటి వద్దకు వెళ్లి తీసుకరావడం అసుపత్రి నుంచి ఇంటికి క్షేమంగా తీసుకెళ్ళే కార్యక్రమం చేపట్టారు. మంత్రి హరీష్‌రావు చొరవతో సిద్దిపేట అసుపత్రిలో త్వరలోనే ప్రారంభించనున్నారు. సిద్దిపేట ప్రభుత్వ అస్పత్రిలో 65 యేండ్లు పై బడిన వయోవృద్దులకు సకల సౌకర్యాలతో వైద్య చికిత్సలు అందతున్నాయి.

### మానసిక ప్రశాంతతతోనే సంపూర్ణ అరోగ్యం

వృద్దులకు, దీర్ఘకాలిక వ్యాధులతో సతమతమవుతున్న రోగులకు అర్ధిక స్థోమత లేని వారికి ప్రస్తుత పరిస్థితుల్లో మానసిక ప్రశాంతత కంటే సంపూర్ణ అరోగ్యం లేదని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ప్రభుత్వ అసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు అత్మీయ పలకరింపు, సేవ, అదరించే విధంగా అరోగ్య సేవలు, పౌష్టికాహారం, జావా లాంటివి ఇచ్చే గొప్ప కార్యక్రమం అలనా కేంద్రంలో ఉపయోగపడుతుందన్నారు. చివరి శ్వాసలో కూడా మానసికంగా మనోధైర్యం ఇవ్వడం కంటే గొప్ప అర్యోగం లేదని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ వైద్య సేవలు పేదలకు ఎంతో మేలు చేస్తాయన్నారు.

## ఐటిఐలలో మూడో విడత అడ్మిషన్లు కోసం నోటిఫికేషన్‌లు జారీ

### ఐటిఐ ప్రిన్సిపల్ యన్ శ్రీనివాస్ రావు

**సంగారెడ్డి , అక్టోబర్ 13, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ లలో ఈ విద్యా సంవత్సరానికి మూడవ విడత అడ్మిషన్లు (2022-23/24) సంవత్సరానికోసం నోటిఫికేషన్ జారీచేసినట్లు ఐటిఐ ప్రిన్సిపల్ యన్ శ్రీనివాస్ రావు గురువారం నాడొక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐలలో 2022-23/24 (మూడవ విడత) అడ్మిషన్లకు దరఖాస్తులు నవీకరణ (ఆన్‌లైన్‌లో) ఈ నెల 13 నుండి 17 వరకు అప్లై చేసుకోవచ్చని తెలిపారు. ఆకస్తిగలవారు తమ ఒరిజినల్ విద్యార్హత సర్టిఫికెట్లు, (ఎస్ఎస్‌సి), కుల ధృవీకరణ, స్థానికత (లోకల్) స్టడీ సర్టిఫికేట్, (తెలంగాణలో చదివి ఉంటే వారిని స్థానికులుగా పరిగణిస్తారు), ఎస్ఎస్‌సి మెమో, టిసి, ఆధార్, ఫోటోతో సహా స్కాన్‌చేసి ఆన్లైన్లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఐటిఐ ప్రిన్సిపల్ యన్ శ్రీనివాస్ రావు తెలిపారు.

## టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న కాంగ్రెస్ సభ్యులు

**కంగ్టి, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** కంగ్టి మండల పరిధిలోని చాప్టా (బి) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవింద్ రావు, మారుతి రావు, ప్రశాంత్ వారి వారి కుటుంబ సభ్యులు తెరాసా ప్రభుత్వం నారాయణఖేడ్ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి సమక్షంలో తెరాస తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే వారికి తెరాసా కండువకప్పి పార్టీలో స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరడం ఎంతో శుభపరిణామమని, నారాయణఖేడ్ నియోజవర్గాన్ని అభివృద్ధిపతంలోకి తీసుకువెళ్తున్నామని, గత పాలకులు నారాయణఖేడ్‌ను భ్రష్టుపట్టించారని, అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని వారికి సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సీఎంను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కోట ఆంజనేయులు, తడ్కల్ గ్రామ సర్పంచ్ గడ్డపు మనోహర్, చాప్టా (బి) గ్రామ సర్పంచ్ , కంగ్టి మండల టీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హత్య చేశారు.. రోడ్డుపై పాడేశారు

### -గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్య

**జిన్నారం, అక్టోబరు 13, ప్రభాతవార్త:** గుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన మండలంలోని ఐడిఏ బొల్లారం పరిధిలో గురువారం చోటు చేసుకుంది. బొల్లారం ఎస్ఐ సురేం దర్‌రెడ్డి కథనం ప్రకారం... గుర్తు తెలియని వ్యక్తి చేతులు, కాళ్లు కట్టేసి హత్య చేశారన్నారు. శవాన్ని బొల్లారం ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డులో పారేసి పోయినట్లు పేర్కొన్నారు. శవానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిర్వహించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సురేందర్‌రెడ్డి వివరించారు.

## ఆయుష్మాన్ భారత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### డిఎంఅండ్‌హెచ్‌గో గాయత్రిదేవి



సూచనలు చేస్తున్న డిఎంఅండ్‌హెచ్‌లో డాక్టర్ గాయత్రిదేవి

**న్యాల్‌కల్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ గాయత్రి దేవి సూచించారు. మండల పరిధిలోని మిర్జాపూర్(బి) గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం మిర్జాపూర్(బి), న్యాల్‌కల్, జహీరాబాద్ ఆస్పత్రి పరిధిలోని ఆశా వర్కర్‌లకు ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 15వ తారీఖు వరకు కొనసాగే శిక్షణ కార్యక్రమాన్ని గాయత్రిదేవి గురువారం ప్రారంభించి కార్యక్రమంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మిర్జాపూర్(బి) పిహెచ్‌సి డాక్టర్ నరేందర్, జిల్లా డిపిహెచ్‌ఎన్ సుందరి, పిహెచ్‌ఎన్ శామల, సంతోషమ్మ, హెచ్ఇ జయలక్ష్మి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి

**సంగారెడ్డి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** సీఎం సహాయ నిధి పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన 40 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు రూ.22,91,600 ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపా ల్‌రెడ్డి మాట్లాడుతూ పేదలకు మన ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని విధాలుగా ఆదుకుంటున్నారన్నారు. తెరాస ప్రభుత్వంలోనే బీద బడుగు వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటున్నారన్నారు. తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధివినాయక ఆలయాల్లో భక్తుల సందడి

### -సిద్దిబుద్ది సమేత గణపతి కళ్యాణోత్సవం

**న్యాల్‌కల్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** ప్రథమ పూజలు అందుకునే పార్వతీదేవి తనయుడు శ్రీ గణపతి ఆలయాలు సంకష్టహార చతుర్థి పర్వదినాన్ని పురష్కరించుకుని గురువారం భక్తులతో ఆలయాలు సందడిగా మారాయి. స్వయంభూవుగా కొలువుదీరి నిత్యపూజలందుకుంటున్న మండలంలోని రేజింతల్ గ్రామ శివారులోని శ్రీ సిద్దివినాయక, హద్నూర్, చీకుర్తి గ్రామాల శివారులోని శ్రీ వరసిద్ధి వినాయక ఆలయాలను ఆయా ప్రాంతాల భక్తులు సందర్శించుకోవడంతో ఆలయ పరిసరాలు విఘ్నేశ్వరుడి నామస్మరణతో మార్మోగాయి. ఆయా ఆలయాలను రంగు రంగు పూలతో అందంగా అలంకరించి సిద్ది, వరసిద్ది వినాయకులకు అభిషేకం చేసి చందనంతో విగ్రహాలకు లేపనం చేసి రంగు రంగు పూలు, గరకతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సిద్దివినాయక ఆలయంలో సిద్దిబుద్ది సమేత గణపతి కళ్యాణోత్సవ పూజా కార్యక్రమాలు వైభవంగా కొనసాగాయి. రేజింతల్ సిద్దివినాయక ఆలయానికి చేరుకున్న భక్తులకు జహీరాబాద్, హైద్రాబాద్, కర్ణాటకలోని బెంగళూరు, బీదర్, బాల్కి పట్టణాలకు చెందిన 22 మంది దాతల సహకారంతో ప్రసాద, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. హద్నూర్ వరసిద్ది వినాయక ఆలయంలో గ్రామానికి చెందిన భక్తుల సహకారంతో అన్నదానం ఏర్పాటు చేశారు. రేజింతల్ ఆలయానికి హద్నూర్ సొసైటీ చైర్మన్ ఎక్కెల్లి జగన్నాథ్‌రెడ్డి, సర్పంచ్ మాతంశెట్టి వీరమణి, మిర్జాపూర్(బి) సర్పంచ్ ఎక్కెల్లి నిర్మలరెడ్డి, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాతంశెట్టి రాజ్‌కుమార్, జహీరాబాద్ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఆలయ కమిటి బాధ్యులు, ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## ఉత్తరపల్లిలో ఉచిత మెగా పశువైద్య శిబిరం

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** తెలంగాణ పాడి పరిశ్రమ ఆధ్వర్యంలో కొండాపూర్ మండలం ఉత్తరపల్లి గ్రామంలో దళిత బంధు డైరీ లబ్ధిదారులకు, ఉత్తర్‌పల్లి పాల ఉత్పత్తి సహకార సంఘ సభ్యుల పాడి పశువులకు పశుసంవర్ధక శాఖ సహకారంతో ఉచిత మెగా పశువైద్య శిబిరం గురువారం నిర్వహించి సుమారు 100 పాడి పశులకు చికిత్స చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ పి మోహన్ మురళి మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా పాలకు ఇచ్చే లీటర్కు 4 రూపాయల పరితోషికం కలిసి 10 శాతం వెన్నకి 77 రూపాయలను రైతులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ విజయడైరీ రైతులకు వివిధ రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా పాడి రైతులకు, పెళ్ళి కానుకగా 5 వేల రూపాయలు, చనిపోతే అంత్యక్రియలకుగా 5 వేల రూపాయలు, విద్యాకానుకగా వారి పిల్లలకు 2 వేల రూపాయలు, ఐటిఐ, జెఈఈలో సీటు సాధించిన విద్యార్థికి 2 వేల రూ. నగదు బహుమతితో పాటు ప్రశంసాపత్రం అందజేస్తుందని వివరించారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడి బాబురావు మాట్లాడుతూ డైరీన లబ్ధిదారు లకు అధిక పాల ఉత్పత్తికి తీసుకోవల్సిన జాగ్రత్తలు వివరించారు. పశువు సంవర్ధక శాఖ అధికారిని యామిని మాట్లాడుతూ పశు పోషణలో మెలుకువలను అధిక పాల ఉత్పత్తుల కొరకు పాటించాల్సిన నియమాలను క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ టి బాలయ్య, గ్రామ ఉపసర్పంచ్ మహేందర్‌రెడ్డి పాల్గొనడం జరిగింది. మండల పశువైద్య అధికారి యామిని, కాంపౌండర్ రాజు, జహీరాబాద్ మిల్క్ చిల్లింగ్ సెంటర్ మేనేజర్ డేవిడ్ పాల ఉత్తత్తిదారుల సహకార సంఘ అధ్యక్షులు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.